
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి




శుక్రవారం 13 డిసెంబరు 2024

## అభివృద్ధికి... శిలాతోరణం "మైనంపల్లి"

## వందేళ్ళ మహాదేవాలయంకు నిధుల వరద...

- కరువున్న సీమలో కరుణామయుని సన్నిధికి 29 కోట్లు
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావం తరువాత మెదక్ చర్చికి నిధుల పరుగులు
- 29 కోట్ల 18 లక్షల రూపాయలతో మెదక్ కెతిడ్రల్ చర్చి సుందరీకరణ
- యాత్రికుల సౌకర్యార్థం 24 కోట్ల 50 లక్షల రూపాయలతో వసతి గృహాల నిర్మాణం
- మంచినీటి సరఫరా కోసం 1 కోటి 50 లక్షల రూపాయల మంజూరు
- చర్చి ఆవరణలో ఏసుక్రీస్తు విగ్రహ ఏర్పాటుకు 45 లక్షల రూపాయల మంజూరు
- చర్చి ప్రాంగణంలో సెంట్రల్ లైటింగ్ కు 18 లక్షల 50 వేల రూపాయలు
- చర్చి పరిసరాల్లో సిసి రోడ్లకు 2 కోట్ల 55 లక్షల రూపాయలు

: మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



మిగతా 4లో

## ఈ నెల 14న సంక్షేమ గృహాలు, పాఠశాలల్లో డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం



మిగతా 8లో

## అభివృద్ధిలో అగ్రగామిగా మెదక్ నియోజకవర్గం

- ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఆరోగ్య సేవలు
- జిల్లాలో అటవీ శాఖ పనితీరు జిల్లాలకు ఆదర్శం
- మెదక్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న

మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు



మిగతా 5లో

## ఈదులనాగులపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

- దర్శించుకున్న మంత్రులు జూపల్లి కృష్ణారావు గారు, పొన్నం ప్రభాకర్ గారు, పటాన్‌చెరు నియోజకవర్గ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్



మిగతా 4లో



# జిల్లాలో గ్రూప్ - 2 పరీక్ష నిర్వహణకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి

## ● పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే (ఉదయం 9 గంటల 30 నిమిషాలకు, మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు) పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేత ● గ్రూప్-2 పరీక్షకు 16 కేంద్రాల్లో 5855 మంది అభ్యర్థులు : అదనపు కలెక్టర్ నగేష్




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : జిల్లాలో గ్రూప్ – 2 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. గురు వారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో , అడిషనల్ ఎస్పీ మహేందర్ , డిఆర్ఓ భుజంగరావు, మెదక్ ఆర్డీఓ రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి, ప్రిన్సిపల్ హుస్సేన్ లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్‌లి గ్రూప్ – 2 పరీక్ష నిర్వహణ, బయోమెట్రిక్ విధానంపై చీఫ్ సూపరింటెండెంట్ లు, ఐడెంటిఫికేషన్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ లు, డిపార్టుమెంటల్ అధికారులు, లోకల్, జాయింట్ రూట్ అధికారులు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ లతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా అదనపు కలెక్టర్‌లి మాట్లాడుతూ.. (783) గ్రూప్–2 పోస్టులకు గాను నాలుగు పేపర్ల వారీగా ఈ నెల 15వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ – 1 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ – 2 పరీక్ష, అలాగే 16వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ – 3 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ – 4 పరీక్ష జరగనుందని తెలిపారు. జిల్లాలో మొత్తం (5,855) మంది అభ్యర్థులు (16) పరీక్ష కేంద్రాల్లో ఈ గ్రూప్–2 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. మెదక్–11, నర్సాపూర్ –03,అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు (16), డిపార్ట్మెంటల్ అధికారులు (16), అబ్జర్వర్ లు (16), ఫ్లయింగ్ స్క్వాడ్ లు (5), బయోమెట్రిక్ అధికారులు (44), ఐడెంటిఫికేషన్ అధికారులు (58), ఐదు రూట్లలో 05 లోకల్, జాయింట్ రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు.

వంద శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష హాల్లో పరీక్ష ప్రారంభానికి ముందే ఓఎంఆర్ షీట్ పై ఇన్విజిలేటర్ లు పరీక్షార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఓఎంఆర్ షీట్ లో అత్యంత జాగ్రత్తగా అభ్యర్థులు వారి వివరాలను కేటాయించిన ఆయా బ్లాకుల్లో తప్పులు లేకుండా నమోదు చేసేలా చూడాలని తెలిపారు.ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. . పరీక్ష కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి, మౌలిక వసతులను కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ కిట్, సిబ్బంది అందుబాటులో ఉండాలని, పరీక్ష పేపర్లు, ఓఎంఆర్ షీట్ లను పకడ్బందీగా, తగిన జాగ్రత్త చర్యల నడుమ తప్పనిసరిగా ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సమయానుకూలంగా వ్యవహరించాలన్నారు.ఇన్విజిలేటర్ లతో సమావేశాలను ఏర్పాటు చేయాలని, సెంటర్ లలో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని, అభ్యర్థుల హాల్ టికెట్, గుర్తింపు పొందిన ప్రభుత్వ ఐడీ కార్డును సరిగా చూడాలని, నిర్దేశించిన రూట్ లలో మాత్రమే ప్రశ్న పత్రాలు, ఓఎంఆర్ పత్రాలను తీసుకొని వెళ్ళాలని, పోలీసు బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్ లు, ఫ్లయింగ్ స్క్వాడ్ లు, రూట్ అధికారులు, అబ్జర్వర్ లు, ఐడెంటిఫికేషన్ అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మహేందర్ మాట్లాడుతూ పరీక్ష సమయానికి బిఎన్ఎస్ –160 (భారతీయ న్యాయ సమితి) సెక్షన్ అమల్లో ఉంటుందని,
పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తామన్నార. అభ్యర్థులకు జిల్లా అదనపు కలెక్టర్ కీలక సూచనలు.



అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్–2 హాల్ టికెట్ లను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు.పరీక్షార్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు.డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్ తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్ లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్ కు అందించాలని తెలిపారు.పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరాదని సూచించారు.పరీక్షార్థులు మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను, బ్లూ (లేదా) బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు.పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్థగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు. అదే విధంగా మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు బయోమెట్రిక్ విధానంపై అధికారులు, ఇన్విజిలేటర్ లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు.అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే లిసమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 9908696575 టోల్ ఫ్రీ నంబరులోలి సంప్రదించి, వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.ఈ సమీక్ష సమావేశంలో టీజీపీఎస్సీ రూట్ ఆఫీసర్, స్పెషల్ అబ్జర్వర్ శ్రీధర్ , డిపిఓ యాదయ్య,, ఇంటర్మీడియట్ ఆఫీసర్ మాధవి, మెప్మా పీడీ ఇందిరా, డిడి ట్రైబల్ వెల్ఫేర్ నీలిమ,పోలీసు శాఖ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతి ప్రధానం

## ఆరోగ్యమే మహాభాగ్యం :ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు మేజర్ న్యూస్..నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి . ఆరోగ్యమే మహాభాగ్యమని,
విద్యార్థి దశనుండే క్రీడల పై ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారిని జిల్లాస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, తహసిల్దార్ రంగారావు, సీఐ వినాయక్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్నటువంటి రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ పిల్లలకు

# కడుపునిండా అన్నం పెట్టే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదు



సిద్దిపేట మేజర్ న్యూస్....3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్నటువంటి రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదు. అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రశాంత్ నగర్ ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ హాస్టల్ అకస్మిక తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మాజీ మంత్రి హరీష్ రావు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఏడాది పాలనతో గురుకులాలు, హాస్టళ్ళు అన్ని ఆగమైపోయిన పరిస్థితి. రేవంత్ రెడ్డి పాలనలో వేలాదిమంది విద్యార్థులు ఆసుపత్రుల పాలయ్యారు. 49 మంది విద్యార్థులను పొట్టన పెట్టుకుంది ప్రభుత్వం.3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్నటువంటి రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదు. కెసిఆర్ 1000 పైగా గురుకులాలు స్థాపించి గురుకులాల గౌరవాన్ని ఎవరెస్టు శిఖరం అంత ఎత్తులో పెట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎస్సీ ఎస్టీ హాస్టళ్ళకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదల చేస్తున్నామని చెప్పారు. ఈ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కు జూన్ నుండి నవంబర్ వరకు ఆరు నెలలుగా మెస్ చార్జీల చెల్లింపులు జరగలేదు. దాదాపు తొమ్మిది లక్షల 50 వేల రూపాయలు బిల్లులు పెండింగులో ఉన్నాయి. హాస్టల్ వార్డెన్లు బంగారం కుదరబెట్టి అప్పులు తెచ్చి విద్యార్థులు ఆకలి తీరుస్తున్నారు. మెస్ చార్జీలు సకాలంలో చెల్లించకపోతే విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఎలా పెడతారు? విద్యార్థుల ఆసుపత్రి పాలైతే ఉపాధ్యాయులను, వార్డెన్లను సస్పెండ్ చేస్తా అంటున్నావ్. శిక్ష రేవంత్ రెడ్డికి వెయ్యాలి. మెస్సు బిల్లులు చెల్లించండి. రేవంత్ రెడ్డి, మెసేజ్ చార్జీలు పెండింగ్ లో పెట్టింది రేవంత్ రెడ్డి, కాబట్టి శిక్ష ముఖ్యమంత్రికి వేయాలి. ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఇప్పటివరకు మిస్ చార్జీలు విడుదల చేయలేదు.రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయి చేతలు గడప కూడా దాటవు. రాష్ట్రమంతా ఇదే పరిస్థితి ఉందేమో.గత సంవత్సరం విద్యార్థులకు ప్లేటు, గ్లాసు, స్పూన్ టవల్స్, స్కూల్ యూనిఫార్మ్ అన్ని సకాలంలో అందాయి.ఈ సంవత్సరం ఇవేవీ ఇవ్వలేదు అని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ పుట్టిన రోజుకు ఫుల్ పేజీ పేపర్ యాడ్ ఇస్తున్నారు. తొమ్మిది రోజుల విజయోత్సవాలు జరుపుకున్నారు. కానీ ఈ పిల్లలకు బుక్కెడు అన్నం పెట్టే చాతకాదా?విద్యార్థులను అర్ధాకలితో ఉంచినందుకు ఏడాది విజయోత్సవాలు చేసుకుంటున్నావా?ఆడపిల్లల హాస్టల్లలో చలికాలం వేడి నీళ్లు రాక ఇబ్బంది పడుతున్నారు. ఎస్సీ గురుకుల పాఠశాలల్లో అక్టోబర్, నవంబర్ మెస్ బిల్లులు పెండింగ్ ఉన్నాయి. పార్ట్ టైం ఉద్యోగులకు 8 నెలలుగా జీతాలు ప్రభుత్వం ఇవ్వడం లేదు.8 నెలల నుండి జీతాలు చెల్లించకపోతే వారు ఎలా పని చేస్తారు? వాళ్ళ కుటుంబాన్ని ఎలా పోషిస్తారు.?ఎస్సీ గురుకుల పాఠశాలల్లో ఆరు నెలలుగా కాస్మె టిక్ చార్జీలు పెండింగ్ లో ఉన్నాయి.ఇదీ రేవంత్ రెడ్డి ఏడాది పాలన! కోతలు ఎక్కువ చేతలు తక్కువ.బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి గారు సత్యవతి రాథోడ్ గారు.. వికారాబాద్ జిల్లా తాండూరులో ఫుడ్ పాయిజన్ వల్ల బాలికలు ఆసుపత్రిలో పాలైతే వారిని పరామర్శించేందుకు వెళ్తుండగా ప్రభుత్వం అడ్డుకోవడం దుర్మార్గం.ప్రభుత్వం సక్రమంగా హాస్టళ్ళు నడుపుతున్న మాట నిజమైతే మాజీ మంత్రులు పోతుంటే ఎందుకు అడ్డుకున్నావు రేవంత్ రెడ్డి? మీ తప్పులు, మీ లోపాలు బయటపడతాయని సబిత గారిని అడ్డుకున్నారు.అరెస్టులు కాదు చేయాల్సింది, పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టు.సంవత్సర కాలం నుంచి హాస్టల్ భవనాలకు అద్దెలు చెల్లించడం లేదు. వెంటనే హాస్టల్ రెంట్లను చెల్లించాలి.ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి పూర్తిగా విఫలమయ్యారు. ముఖ్యమంత్రి ఏనాడైనా ఒక ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ కు వెళ్లి విద్యార్థుతో భోజనం చేసావా?. ఒకనాడైనా విద్యార్థులను పరామర్శించావా? అధికారంలోకి వచ్చాక ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను విస్మరిస్తున్నాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి ప్రాధాన్యతలు వేరు. ఫోర్త్ సిటీ కడతా ఆరు లైన్ల రోడ్డు మీ భూముల దాకా వేసుకుంటా.. ఇవి నీ ప్రాధాన్యతలు.కోట్ల రూపాయల డబ్బు ఉత్సవాల పేరుతో వృథా చేశారు. పిల్లలు భోజనం చేసే అన్నం చూస్తే ఆవేదన కలిగింది. కెసిఆర్ హాస్టల్లో విద్యార్థులకు కడుపునిండా సన్నబియ్యంతో భోజనం పెట్టారు.మీరు దొడ్డు బియ్యంతో అన్నం పెడుతుంటే ముద్దలాగ అయిన అన్నాన్ని విద్యార్థులు తినలేక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి మంత్రులకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు అంటే చిన్న చూపు. తక్షణమే ప్రభుత్వం హాస్టల్ మెస్ బిల్లులన్నీ విడుదల చేయాలి.ఆరు నెలలుగా సిద్దిపేట ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కి బిల్లులు విడుదల చేయలేదు. ఆరు నెలలుగా బిల్లులు లేకుండా విద్యార్థులకు భోజనం ఏ విధంగా పెడతారు? అటెండర్ అన్నం పెడుతున్నప్పుడు విద్యార్థులు అర్థాలతో ఉన్నారు మెస్ బిల్లులు విడుదల చేయాలని గుర్తు చేయండి. కనీసం అన్నం తినేటప్పుడు అయినా విద్యార్థులు గుర్తొచ్చి మెస్ బిల్లులు విడుదల చేస్తాడేమో.

# నేను అందించిన సేవలకు గత ప్రభుత్వం ఇప్పటికీ బాకీ ఉంది

## తెలంగాణ తల్లి విగ్రహ శిల్పి రమణారెడ్డి రెడ్డి




సిద్దిపేట:మేజర్ న్యూస్: తనపై వస్తున్న ఆరోపణలను చూసి చలించి తన సొంత జిల్లా ఐన సిద్దిపేట గడ్డ మీదనే వాటికి సమాధానం చెప్పాలనే ఉద్దేశంతోనే మీడియా సమావేశం ఏర్పాటు చేశానని అన్నారు తెలంగాణ తల్లి నూతన విగ్రహ శిల్పి యం.వి.రమణారెడ్డి.గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తన బాల్య మిత్రులు గుండేటి శ్రీనివాస్, జనార్ధన్ రెడ్డి,రవీందర్ రెడ్డి లతో కలిసి రమణా రెడ్డి మాట్లాడుతూ ఆత్మగౌరవంతో బ్రతికే కళాకారుడిగా,కళని నమ్ముకొని,కళ కోసం పరితపించి ఈ ప్రాంత గౌరవాన్ని,ఖ్యాతిని ప్రపంచానికి చాటి రాజకీయాలకు అతీతంగా తన వంతు పాత్ర పోషిస్తూ ముందుకు వెళు తున్నానని చెప్పారు.అలాంటి వ్యక్తిత్వం ఉన్న తన మీద మోపిన అభాండాన్ని, అబద్ధాలను ఎదుర్కోవడానికి ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేశానన్నారు.తెలంగాణ మీద ప్రేమాభిమానాలతో,బాధ్యతతో, నిస్వార్ధంగా తెలంగాణ ఉద్యమంలో తనవంతు క్రియాశీలక పాత్ర పోషిస్తూ ఎన్నో ఆర్ట్ క్యాంపులు తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించానని ఎన్నో పోస్టర్లు, డిజైన్లు లోగోలు వేశానని అన్నారు. తొలి ఆర్ట్ క్యాంపు సిద్దిపేటలోనే మొదలైన విషయం అందరికి తెలుసున్నారు.2008కి ముందు తాను జర్మనీలో ఉన్నప్పటికీ ఉద్యమంలో భాగమై తెలంగాణ సాధనకోసం ఇక్కడే ఉండిపోయానని పార్టీలకు అతీతంగా తన కళ ద్వారా సేవ చేస్తున్నానని చెప్పుకొచ్చారు.తనను చిన్ననాటి నుండి చూసిన వ్యక్తిగా,తన సామజిక చైతన్యాన్ని, సేవా దృక్పదాన్ని దగ్గరగా చూసి కూడా నందిని సిధారెడ్డి నూతన తెలంగాణ తల్లి రూప శిల్పులపై అభాండాలు మోపడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూలో నూతన తెలంగాణ తల్లి శిల్పులపై ఆరోపణలు చేస్తూ, ఒక నిజాయితీ కలిగిన కళాకారుడిపై కోట్ల రూపాయలు తీసుకొని కొత్త తెలంగాణ తల్లి శిల్పాన్ని రూపుదిద్దారని అభాండాలు వేయడం దుర్మార్గమన్నారు.నూతన తెలంగాణ తల్లి విగ్రహం నిర్మాణానికి గాను ఈనాటికి ఒక్క రూపాయి కూడా అడ్వాన్స్ తాను తీసుకోలేదని పత్రికా ముఖంగా తెలియజేశారు.ప్రభుత్వ కాంట్రాక్టు పనులకు అడ్వాన్స్ లు కూడా ఉండవనే విషయం సిధారెడ్డికి తెలియదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో తాను ప్రభుత్వ సంస్థలకు చేసిన నాలుగైదు పనుల్లో నేటికీ బిల్లులు విడుదల కాలేదని ఉన్నత పదువులు చేసిన ఈ ప్రాంతానికి చెందిన నాయకులు ఏ ఒక్కరూ తనకు సహాయం చేయలేదని పైగా ఇప్పుడు విగ్రహ తయారీకి తాను 15 కోట్లు తిన్నాననడం సిగ్గుచేటని మండిపడ్డారు. 2015లో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు తెలంగాణ తొలి శకటాన్ని బోనాలు డిజైన్ చేసిన దానికి గాను నేటికీ ఒక్క రూపాయి కూడా తనకు రాలేదన్నారు.నందిని సిధారెడ్డి, దేశపతి శ్రీనివాస్ లాంటి ఎందరికో విన్నవించినా నాటి ప్రభుత్వం స్పందించలేదని ఈ విషయమై కొత్త ప్రభాకర్ రెడ్డి,కే.వీ.రమణా చారి కూడా ప్రభుత్వానికి లెటర్స్ ఇచ్చారు అయినా కూడా ఆ బిల్లులు నేటికీ రాలేదని ద్వజమెత్తారు.మొదట్లో ఈ డిజైన్ ను ఢిల్లీ అధికారులు ఆమోదించని కారణంగా తన స్వంత డబ్బులతో కోర్టును ఆశ్రయించి నాటి ముఖ్యమంత్రితో సహా ఎందరో మంత్రులను కలిసి వారితో లెటర్స్ తీసుకొని ఢిల్లీ చుట్టూ తిరిగి చివరిగా తెలంగాణ శకటాన్ని ప్రదర్శించేలా చేశామన్నారు.దాన్ని కూడా ఆంధ్ర కాంట్రాక్టర్కు అప్పజెప్పాలని చూసారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామజ్యోతి లోగో డిజైన్ కు నేటికీ ఒక్క రూపాయి కూడా రాలేదని సిధారెడ్డి చైర్మన్గా వ్యవహరించిన తెలంగాణ సాహిత్య అకాడెమీ లోగోకు గాను ఒక పెద్దమనిషికి యాభైవేలు ఇస్తేగాని బిల్లు రాలేదన్నారు.2018లో మొదలైన తెలంగాణ అమరవీరుల స్మారకం నిర్మాణం అమర జ్యోతి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని దేశం గర్వించే విధంగా ప్రంపంచంలోనే అతిపెద్ద అతుకులు లేని స్టెయిన్లెస్ స్టీల్ నిర్మాణాన్ని డిజైన్ చేసి తన పర్యవేక్షణలో నిర్మిస్తే నేటికీ 40% డబ్బులు రాలేదని కాంట్రాక్టర్కు మాత్రం 98% చెల్లింపులు జరిగాయని చెప్పారు.ఏడు సంవత్సరాల శ్రమతో ఒక అద్భుత నిర్మాణాన్ని చేస్తే ప్రారంభం రోజు కనీసం కళాకారుడిగా సన్మానానికి కూడా తాను నోచుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కోట్లు ఉన్నవాళ్ళకి కోటి ఏమి సరిపోతాయి.అయినా కోటి ఇస్తానన్న వారెవరు? కోట్లు ఉన్నవారి తల్లులకు కిరీటాలు పెడతారేమో కాని మా లాంటి వారి తల్లులకు కిరీటాలు పెట్టలేము కళాకారులుగా తెలంగాణ తల్లిలో తమ తల్లులను చూసుకోవాలనుకున్నాం కాని, దేవతామూర్తులను కాదని గత తెలంగాణ తల్లి విగ్రహానికి ప్రస్తుత తెలంగాణ తల్లి విగ్రహానికి పోలికలు చెప్పారు.నందిని సిద్దారెడ్డికి గత శిల్పంలో పోచంపల్లి చీర కనిపించిందంటే ఈయన కళారాధనకు జోహార్లు అని సిద్ధారెడ్డి చైర్మన్ గా ఉన్న కాలంలోనే ప్రపంచ తెలుగు మహాసభలు జరిగిన విషయం అందరికి విదితమేనని కళాకారులను,కళను డబ్బుతో ముడి పెట్టే ఈయన నాటి ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణకు ఎంత తీసుకున్నారో అని ప్రశ్నించారు.సిధారెడ్డి ఆరోపణలు,అర్ధ రాహిత్యంగా, మూర ంగా అనిపిస్తున్నాయని కళాకారులను అగౌరవ పరుస్తూ కళను డబ్బుతో ముడిపెట్టి,డబ్బు కోసమే కళాకారుడు ఉన్నట్టు ఆరోపణలు చేయటం ఒక విద్యావేత్తగా,పెద్ద మనిషిగా సిగ్గుచేటన్నారు.గత ప్రభుత్వంలో అధికార హోదాను అనుభవించి, ఆస్వాదించి,డబ్బులో మునిగి, అంతా డబ్బుల మయమనే అహంకారంతో సిధారెడ్డి మాట్లాడుతున్నారన్నారు.గత ప్రభుత్వ హయాంలో తాను ఏ పదవులు చేపట్టలేదని,ఏ ప్రభుత్వ ఉద్యోగం చేయలేదని స్పష్టం చేశారు.తాను ఎలాంటి జీతాన్ని పొందలేదని అన్ని అనుభవించిన మీరు,ఒక నిజాయితీ పరుడిపై అభాండాలు వేస్తారా ఒక కళాకారుడిగా ఆత్మగౌరవంతో, ఆత్మాభిమానంతో,నిజాయితితో పనిచేసేవాడినని తెలంగాణ తల్లి రూపకల్పనకు కళాకారుడిగా తాను కోట్ల రూపాయలు తీసుకున్నాననే అరోపణను రుజువుచేయాలి లేదా పత్రికాముఖంగా క్షమాపణ చెప్పాలని నందిని సిధారెడ్డిని డిమాండ్ చేశారు.ఊడిగంలో మేధస్సు వికటించినట్టు,నందిని సిధారెడ్డికి నిజాయితీ విలువ అర్ధం కావడం లేదని మూడు సంవత్సరాల సాహిత్య అకాడెమీ చైర్మన్ గా ఉండి ఒక రాష్ట్ర గేయం ఉండాలని,రాష్ట్రానికి ఒక విగ్రహం ఉండాలని ఏనాడైనా ప్రయత్నించారా,ఉద్యమానికే స్ఫూర్తిదాయకంగా నిలిచిన గన్ పార్క్ అమరుల స్మారక శిల్పిని గౌరవించాలనే ఆలోచన రాలేదా, రాష్ట్రంలో ఉన్న కవులు, రచయితలను గౌరవించాలని ఏనాడైనా ఆలోచన చేసారా అని నిలదీశారు.తెలంగాణ తల్లి గురించి మాట్లాడే ముందు సబ్బండ వర్ణాల తెలంగాణ ఆకాంక్ష గురించి, తెలంగాణ అమరుల త్యాగం గురించి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని అమరుల త్యాగ ఫలితమే సాధించిన తెలంగాణ ఆవిష్కరణకు మూలం అని అన్నారు.పూర్వ తెలంగాణ తల్లి శిల్పం ప్రభుత్వం రాకముందు, నాటి ఉద్యమ అవసరాలకు ప్రజలను తెలంగాణ చైతన్యాన్ని తెలంగాణ అస్తిత్వ ఆలోచన రేకెత్తించడానికి చేసిన ప్రయత్నమని చెప్పారు.కొందరు మేధావులుగా తమను తాము చిత్రీకరిస్తూ పెయిడ్ బానిసలుగా వ్యవహరిస్తున్నారని త్వరలో తేటతెల్లమవుతుందన్నారు. అమరుల త్యాగాలను, బహుజనుల ఉద్యమ భాగస్వామ్యాన్ని త్యజించి, బతుకమ్మనే చరిత్రగా చిత్రీకరించి, బోనాలు,సమ్మక్క సారలమ్మ,సదర్ లాంటి పండుగలను కించపరిచే ఊడిగరాజకీయమా ఈ పెద్దమనిషి చేసేది అంటూ దుయ్యబట్టారు. మేధావులు స్వార్థంతో 'మేధావు 'లైతే ఈ సమాజం ఏమైపోవాలని నూతన తెలంగాణ తల్లిపై కొందరు చేసే దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ ఎలాంటి చర్చ కైనా తాను సిద్ధమేనని పత్రికా ముఖంగా తెలియజేస్తున్నానని అన్నారు

# జీపీ పోలింగ్ కేంద్రాల ఫైనల్ లిస్ట్ విడుదల

కోహెడ మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఫైనల్ డ్రాఫ్ట్ లిస్టు గురువారం ఎంపీడీవో గడ్డం కృష్ణయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా అన్ని పార్టీల అధ్యక్షులతో సమావేశాన్ని నిర్వహించారు.మండలంలోని 27 గ్రామాలలో మొత్తం ఓటర్లు 37 వేల 644 కాగా ఇందులో పురుషులు 18 వేల 599, మహిళలు 19 వేల 44, ఒక ట్రాన్స్జెండర్ ఉన్నట్లు తెలిపారు. అలాగే మొత్తం వార్డులు 244 కాగా పోలింగ్ కేంద్రాలు 244గా ఉన్నట్లు తెలుపుతూ ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని మండల పార్టీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జీ ఎంపీవో ఎం.శోభ, బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెరుగు నరేందర్రెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి



వేల్పుల వెంకటస్వామి, సీపీఐ మండల కార్యదర్శి ముంజ గోపి, బీఎస్పీ మండల అధ్యక్షుడు వేల్పుల మహేష్, నాయకులు పిల్లి నర్సయ్య, తిప్పారపు నాగరాజు, పోలవేని కుమారస్వామి, బండారు లక్ష్మణ్, చల్ల సత్తిరెడ్డి, కొమ్ముల రాంచంద్రరెడ్డి ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం : విరుపాక శ్రీనివాస్ రెడ్డి



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: మండల పరిధిలోని మెదినీపూర్ గ్రామానికి చెందిన తాడెం సాయిలు అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుకునూరుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి ఐదు వేల రూ.ఆర్థిక అందజేశారు.

## సీఎం కప్ మండల స్థాయి పోటీల్లో బహుమతులు ప్రధానం



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : మండలంలో గత మూడు రోజులుగా నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి పోటీల్లో గురువారం సాయంత్రం విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. కబడ్డీ కోకో వాలీబాల్ పోటీల్లో బాలుర బాలికల విభాగాల్లో మండల స్థాయి బహుమతులను అందజేశారు కార్యక్రమంలో ఎంపీడీవో రఫీకున్నీసా తహసిల్దార్ గ్రేస్ బాయ్ ఎస్ఐ శంకర్ ఎంఈఓ వెంకటేశం విట్టల్ పిడి హరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దత్త జయంతి ఉత్సవాలకు ముస్తాబవుతున్న మాణిక్య ప్రభు మందిరం



పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : దత్త జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పెద్ద శంకరంపేట లోని మాణిక్యప్రభు మందిరం... ప్రియాంక కాలనీలోని సంతోషిమాత ఆలయాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు.. మాణిక్య ప్రభు ఆలయానికి నూతనంగా రంగులు వేయడంతో పాటు ఈ సంవత్సరం నూతనంగా నిర్మించిన స్వామివారి కమాన్ అందరినీ ఆకట్టుకుంటుంది.. దత్త జయంతి ఉత్సవాలలో భాగంగా ఈనెల 14వ తేదీ శనివారం ఉదయం 6: గంటలు నుండి స్వామివారికి అభిషేకాలు.. 9 గంటలకు యజ్ఞం.. మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాద వితరణ.. రాత్రి 7 గంటలకు ఆలయ ప్రాంగణంలో దీపారాధన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.. 15వ తేదీన ఆదివారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం.. సాయంత్రం దత్తాత్రేయ స్వామి పల్లకి సేవ నిర్వహించబడుతుందని ఆలయ కమిటీ బాధ్యులు వివరించారు.. ఇన్సాలలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

# యువకుడు మృతి




మిరుదొడ్డి,మేజర్ న్యూస్: మండల కేంద్రానికి చెందిన కుమ్మరి రాజు తండ్రి శివయ్య 29, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఈ నెల 11 నాడు రాత్రి మరణించినట్లు స్థానిక ఎస్సై పరశురాం గురువారం రోజున తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మిరుదొడ్డి గ్రామానికి చెందిన కుమ్మరి రాజు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తాడు అతనికి భార్య మేఘమాల మరియు ఐదు సంవత్సరాలు లోపు ఇద్దరు కొడుకులు ఒక కుమార్తె ఉన్నట్లు తెలిపారు.ఈనెల 9 న మృతుడు మిరుదొడ్డి నుండి గజ్వేల్ కు వెళ్తుండగా మండల పరిధిలోని లింగుపల్లి గ్రామ శివారులో అటువైపు నుంచి వస్తున్న చిట్యాల వాస్తవ్యుడైన ఘటాని యాదగిరి యొక్క వాహనంతో ఢీకొనగా తీవ్ర గాయాలు కాగా దుబ్బాక ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం నిమిత్తం ఆర్ వి ఎం హాస్పిటల్ కి తరలించినారు .చికిత్స పొందుతూ 11 న రాత్రి మరణించగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు ఎస్సై తెలిపారు.

# అభివృద్ధికి,,, శిలాతోరణం "మైనంపల్లి" వందేళ్ళ మహాదేవాలయంకు నిధుల వరద,,,

● కరువున్న సీమలో కరుణామయుని సన్నిధికి 29 కోట్లు ● ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావం తరువాత మెదక్ చర్చికి నిధుల పరుగులు ● 29 కోట్ల 18 లక్షల రూపాయలతో మెదక్ కెతిడ్రల్ చర్చి సుందరీకరణ ● యాత్రికుల సౌకర్యార్థం 24 కోట్ల 50 లక్షల రూపాయలతో వసతి గృహాల నిర్మాణం ● మంచినీటి సరఫరా కోసం 1 కోటి 50 లక్షల రూపాయల మంజూరు ● చర్చి ఆవరణలో ఏసుక్రీస్తు విగ్రహ ఏర్పాటుకు 45 లక్షల రూపాయల మంజూరు ● చర్చి ప్రాంగణంలో సెంట్రల్ లైటింగ్ కు 18 లక్షల 50 వేల రూపాయలు ● చర్చి పరిసరాల్లో సిసి రోడ్లకు 2 కోట్ల 55 లక్షల రూపాయలు ● మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ కెతిడ్రల్ చర్చి 1952 లో కరువున్న సీమలో... ఆసియా దేశంలోనే రెండవ చర్చిగా మెదక్ పట్టణంలో నిర్మాణం చేపట్టారు. డిసెంబర్ 25, 2024 నాటికి ఆ మహాదేవాలయం కు వందేళ్ళు పూర్తి కానున్నాయి... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భావం అయినప్పటి నుండి.... తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తరువాత కూడా మెదక్ మహాదేవాలయానికి నిధులు వచ్చిన దాఖలాలు లేవు.... కాని గత సంవత్సర కాలంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో చరిత్రలో మొట్టమొదటి సారిగా కాంగ్రెస్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి వందేళ్ళ మహాదేవాలయ సన్నిధికి 29 కోట్ల 18 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేసి ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయడం గొప్ప పరిణామం అని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. గురువారం చిన్నశంకరంపేట, రామాయంపేట, హావేళిఘణాపురం మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలపై పర్యటించిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శతవసంతాలు పూర్తి చేసుకుంటున్న మెదక్ మహాదేవాలయం అభివృద్ధి కోసం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 29.18 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జి.ఓ.ఆర్.టి. నెం. 320 ప్రకారం జారీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంఛిన మెదక్ కెతిడ్రల్ చర్చిలో వివిధ అభివృద్ధి పనులకు నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ విజ్ఞప్తి చేయడంతో స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 29 కోట్ల 18 లక్షల 50 వేల రూపాయలు స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ నుండి విడుదల చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా యాత్రికుల సౌకర్యార్థం 24 కోట్ల 50 లక్షల రూపాయలతో వసతి గృహాల నిర్మాణం, మంచినీటి సరఫరా కోరం 1 కోటి 50 లక్షల రూపాయలు, చర్చి ఆవరణలో ఏసుక్రీస్తు విగ్రహ ఏర్పాటుకు 45 లక్షల రూపాయలు, చర్చి ప్రాంగణంలో సెంట్రల్ లైటింగ్ కు 18 లక్షల 50 వేల రూపాయలు, చర్చి పరిసరాల్లో సిసి రోడ్లకు 2 కోట్ల 55 లక్షల రూపాయలు విడుదల అయినట్లు ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ పేర్కొన్నారు. ఏడుపాయల వనదుర్గమ్మ.పోచారం అభయారణ్యం అభివృద్ధిలపై ప్రత్యేక ఫోకస్..తెలంగాణ రాష్ట్రమే కాకుండా కర్ణాటక, మహారాష్ట్రాల నుండి తల్లిలాగా పోల్చుకునే ఏడుపాయల వనదుర్గమ్మ దేవాలయం తో పాటు ప్రకృతి రమణీయతను చాటే పోచారం అభయారణ్యాల అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. వందేళ్ళ మహాదేవాలయానికి ఏ ప్రభుత్వం చేయని విధంగా సంవత్సర కాలం పూర్తి అయిన కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి అభివృద్ధి పై చిత్తశుద్ధిని చాటుకుందని, అదే విధంగా ప్రత్యేక నిధులతో ఏడుపాయల దేవస్థానం మరియు పోచారం అభయారణ్యాలను అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు..మెదక్ వందేళ్ళ మహాదేవాలయానికి అభివృద్ధి కొరకు 29 కోట్ల 18 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పర్యాటక శాఖ మాత్యులు జూపల్లి క్రిష్ణారావు, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రివర్యులు కొండా సురేఖ, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహా లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఈదులనాగులపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

**- దర్శించుకున్న మంత్రులు జూపల్లి కృష్ణారావు గారు, పొన్నం ప్రభాకర్ గారు, పటాన్‌చెరు నియోజకవర్గ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్**

రామచంద్రపురం మేజర్ న్యూస్ : తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులనాగులపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వాములు వందలాదిగా తరలివచ్చి అయ్యప్ప స్వామి భజనలు, సంకీర్తనలు, నామస్మరణతో ఈదులనాగులపల్లి గ్రామం మారుమ్రోగింది. ఈ





కార్యక్రమానికి ముఖ్యఅతిథులగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర పర్యాటక మరియు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు గారు, బీసీ సంక్షేమ & రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు, TGIIC చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్.

# సిఎం కప్ క్రీడా పోటిల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత



రాయికోడ్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజక వర్గం రాయికోడ్ మండల కేంద్రం లో గల రాధ కృష్ణ మెమోరియల్ హై స్కూల్ లో సీఎం కప్ 2024 క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య సార్ ,మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్ గారు, ఎంపిడిఓ,రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు,ఏఎంసి వైస్ చైర్మన్ వినయ్,రాయికోడ్ మండల తాజా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్,రాయికోడ్ తాజా మాజీ సర్పంచ్ కేదార్ నాథ్ పటేల్,మాజీ ఏఎంసి చైర్మన్ యేసయ్య, నల్లంపల్లి సొసైటీ చైర్మన్ నాగిషెట్టి పటేల్,యువనాయకులు చరణ్,పాఠశాల సిబ్బంది విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.



# వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి:జిల్లా కలెక్టర్

## గైర్హాజరైన ఉద్యోగులపై ఆరా తీసిన కలెక్టర్

**పాపన్నపేట మండలం పొడచంపల్లి పి.హెచ్.సీ ఆకస్మిక తనిఖీ**





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : జిల్లాలోని ప్రభుత్వ వైద్యులు , వైద్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. కలెక్టర్ గురువారం ఉదయం పాపన్నపేట మండలం పొడచంపల్లి పి. హెచ్.సిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలో సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్, రోగుల ఓపి రిజిస్టర్, మందుల స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. కేవలం దవాఖాన లో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్యులు , వైద్య సిబ్బంది ప్రతి రోజు సమయపాలన పాటిస్తూ సకలం లో ఆసుపత్రులకు హాజరై రోగులకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.గైర్హాజరైన ఉద్యోగులపై సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఫోన్ ద్వారా ఆరా తీశారు. నివేదికల సమర్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని,ఆసుపత్రులలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలోని పరిసరాలు పరిశీలించారు.కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు...అండగా ఉంటాం

## -మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు



చిన్నకోడూరు,మేజర్ న్యూస్ :మండలంలోని పెద్దకోడూరు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ వర్కోలు పరంధాములు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు.గురువారం కానిస్టేబుల్ పరంధాములు కుటుంబాన్ని మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు పరమార్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.రోడ్డు ప్రమాదంలో పరంధాములు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు.గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు నక్క పరమేశ్వర్, సలేంద్రి గ్రామానికి చెందిన బాలమల్లు ఇటీవల మరణించారు.కుటుంబాలను పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులు అధైర్య పడొద్దని...అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ, పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ ,సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు కాముని ఉమేష్ చంద్ర ఎంపీటీసీ ఫోరం మాజీ మండల అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, సీనియర్ నాయకులు పోచబోయిన శ్రీహరి యాదవ్ మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు కీసరి పాపయ్య, మాజీ సర్పంచులు బట్టు లింగం, నాయకులు చిట్టి వెంకట్ రెడ్డి, లచ్చపేట బాల్ నర్సయ్య,సామల మధు, విద్యాసాగర్ రెడ్డి పాల్గొన్నారు.

# అభివృద్ధిలో అగ్రగామిగా మెదక్ నియోజకవర్గం

**● ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఆరోగ్య సేవలు ● జిల్లాలో అటవీ శాఖ పనితీరు జిల్లాలకు ఆదర్శం**

**● మెదక్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు**





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...మెదక్ నియోజకవర్గాన్ని అగ్రగామియా నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తెలిపారుగురువారం మెదక్ జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు విస్తృతంగా పర్యటించారు చిన్నశంకరంపేట మండల కేంద్రంలో నూతనంగా వచ్చిన అంబులెన్స్ లను శాసనసభ్యులు ప్రారంభించారు.మెదక్ పట్టణంలోని అవుసులపల్లి లోని జిల్లా



అటవీశాఖ అధికారుల క్వార్టర్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఆరోగ్య సేవల అందాలన్నారు. చిన్న శంకరంపేటలో అంబులెన్స్ సేవలు ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి రావడం శుభ పరిణామం అని అన్నారు.మెదక్ అవుసులపల్లి 24 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అటవీశాఖ వన సంరక్షణ నివాసగృహం శాసనసభ్యులు ప్రారంభించారు. అటవీ శాఖ పనితీరు ఆదర్శనీయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం జోజి డీఎఫ్ఓ, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు సిపి.అనురాధ



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (a )నుండి (f) మరియు 22 (2) (a) & ( ఎ), & 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 No IX ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం ఈ నెల 14 నుండి 29 వరకు , ఉదయం 6 గంటల నుండి 6 గంటల వరకు ఆమలులో వుంటుందనీ సిపి అనురాధ గురువారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు. కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలనీ బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామనీ హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు. కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు ఈ నెల 14 నుండి ఉదయం 6 గంటల నుండి 29 వరకు ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుందన్నారు.

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 db (A), 45db (A), 65db (A), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, (రెగ్యులేషన్ & కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగిందన్నారు. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 223 BNS, సెక్షన్ 70(A), 70(డీ) 70 C, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే సర్వేయర్లు యాప్ ద్వారా నిర్వహణ

**సర్వే పారదర్శకంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...ఇందిరమ్మ ఇండ్ల సర్వే శరవేగంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.పాపన్నపేట మండలం యూసు పేటలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే సర్వేయర్లు యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే పారదర్శకంగా నిర్వహించాలని యాప్ లో ఏమైనా సమస్యలు ఏర్పడినట్లైతే సంబంధిత ఈ డిస్టిక్ మేనేజర్ ను సంప్రదించి



సమస్యలను నివృత్తి చేసుకొని ఇందిరమ్మ కమిటీలకు సమాచారం అందించి సర్వే నిర్వహించాలన్నారు. జిల్లాలో సొంతింటి కల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేదల్లో ఆశలు చిగురిస్తున్నాయన్నారు. సర్వే నిర్వహణకు వచ్చిన సర్వేయర్లకు ప్రజలు సంబంధిత పత్రాలు అందించి సహకరించాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వే శరవేగంగా సాగుతుందని. క్షేత్రస్థాయిలో అసలైన లబ్ధిదారులను గుర్తిస్తున్నామన్నారు. జిల్లాలో ఇళ్ల లబ్దిదారుల ఎంపిక కోసం చేపట్టిన సర్వే జోరుగా కొనసాగుతోంది. అని వివరించారు.ఈ కార్యక్రమంలో పాపన్నపేట తాసిల్దార్ సతీష్, ఆర్ఐ నాగరాజు, ఎంపీఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ విధినిర్వహణలో క్రమశిక్షణకు ప్రతిరూపం

## ఖజానా శాఖ అధికారి సాయిలు

**హైదరాబాద్ అసిస్టెంట్ సెక్రటరీ ఫైనాన్స్ గా పదోన్నతి పొందిన జిల్లా ఖజానా శాఖ అధికారి సాయిలు**

## శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....హైదరాబాద్ అసిస్టెంట్ సెక్రటరీ ఫైనాన్స్ గా పదోన్నతి పొందిన జిల్లా ఖజానా శాఖ అధికారి సాయిలు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుభాకాంక్షలు తెలిపారు.నూతన ఇన్చార్జి ఖజానా శాఖ అధికారి గా సత్య సోమేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవిధి నిర్వహణలో క్రమశిక్షణ, ఉన్నతాధికారి మన్ననలు పదోన్నతికి సోపానాలు గా నిలుస్తాయని ఇదే స్ఫూర్తిగా పనిచేసి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకాంక్షించారు.ఖజానా శాఖ అధికారి సాయిలు మాట్లాడుతూ మెదక్ లో 2021 నుండి నేటి వరకు ఖజానా శాఖ జిల్లా అధికారిగా బాధ్యతలు నిర్వహించానని ఈరోజు బదిలీపై హైదరాబాద్ లో అసిస్టెంట్ సెక్రటరీ ఫైనాన్స్ గా నియమింపబడ్డానని మెదక్ జిల్లాలో .2021 నుండి నేటి వరకు నాకు అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందించిన గౌరవనీయులు జిల్లా కలెక్టర్ .రాహుల్ రాజ్ . కలెక్టరేట్ సిబ్బందికి , అధికారులకు, ఇతర శాఖాధిపతులకు ,జిల్లాలోని అన్ని శాఖల డీడీవో లకు , ట్రెజరీ శాఖ లోని అధికారులు మరియు స్టాఫ్ అందరికీ కృతజ్ఞతలు.మెదక్ జిల్లా ట్రెజరీ అధికారిగా సేవలు అందించగలగడం సంతృప్తికరంగా ఉందన్నారు.

## కాంగ్రెస్ పాలన ప్రజా పాలన కాదు..

# రైతులకు బేడీలు వేసే పాలన

- ఆడబిడ్డల పై అకృత్యాలు చేసే దుర్మార్గులపై చర్యలు లేవు
- మత్తు పదార్థాల మాఫియాకు శిక్షలు ఉండవు
- భూ కబ్జాలు చేసే కాంగ్రెస్ గద్దల పై కేసులు ఉండవు
- తన రక్తాన్ని చెమటగా మార్చి బుక్కెడు బువ్వ పెట్టే రైతు చేతికి సంకెళ్లా?



సంగారెడ్డి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజా పాలన కాదు.. రైతులకు బేడీలు వేసే పాలన అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. తన రక్తాన్ని చెమటగా మార్చి బుక్కెడు బువ్వ పెట్టే రైతు చేతికి సంకెళ్లా వేసేందుకు సిగ్గనిపించడం లేదా రేవంత్ అంటూ ఆయన మండిపడ్డారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లగచర్ల రైతు ఈర్యా నాయక్ను చికిత్స కోసం సంగారెడ్డి ఆస్పత్రికి బేడీలతో తీసుకెళ్లడంపై సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో లగచర్ల రైతు ఈర్యా నాయక్ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంది సెంట్రల్ జైల్లో ఉన్న లగుచర్ల ఇద్దరు ఖైదీలు రాఘవేందర్, బసప్ప ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరామర్శించారు. లగచర్ల బాధితులు చాలా బాధ పడ్డారని, కుటుంబానికి ఇన్ని రోజులు ఇప్పుడు లేమని గుండె పగిలే బాధలో ఉన్నారని ఎమ్మెల్యే తెలిపారు. లగచర్ల రైతుల పై ప్రభుత్వ తీరు మార్చుకోవాలని, కలెక్టరే స్వయంగా ఏదాడి జరగలేదు అని చెప్పినా కూడా రైతులను అరెస్టు చేసి చిత్రహింసలు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. లగచర్ల రైతులపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ టి ఎన్ జి ఓ ఎస్ సంగం రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, మాజీ సిడిసి చైర్మన్ కాసాలా బుచ్చిరెడ్డి, ఆర్ వెంకటేశ్వర్లు, సాబేర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలకు థర్మల్ సిస్టమ్స్ పరిశ్రమ చేయూత

## - 10 లక్షల సిఎస్ఆర్ నిధులతో వసతుల కల్పన - పరిశ్రమ సహకారానికి చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి ధన్యవాదాలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల అభివృద్ధికి థర్మల్ సిస్టమ్స్ పరిశ్రమ చేయూత అందించింది. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి పరిశ్రమల అధ్యక్షుడు, డైరెక్టర్ ఆనంద్ రావు,



ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రావుతో కలిసి 10 లక్షల రూపాయల విలువైన సౌకర్యాలను పాఠశాలకు అందజేశారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో చైర్పర్సన్ రోజా బాల్ రెడ్డి మాట్లాడుతూ... పాఠశాల ఉన్నతికి సంపూర్ణ సహకారం అందిస్తున్న పరిశ్రమ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల మైదానాన్ని మట్టి పోసి చదును చేయించడం, క్రీడా సామాగ్రి, ఫర్నిచర్ ను పాఠశాలకు అందించడానికి అభినందించారు. సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధికి సహకరిస్తున్న థర్మల్ సిస్టం పరిశ్రమ యజమాన్యాన్ని అభినందించారు. అదేవిధంగా పాఠశాలకు సంపును ఏర్పాటు



చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఇండస్ట్రియల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, డైరెక్టర్ ఆనందరావు మాట్లాడుతూ.. పాఠశాలలో నిర్వహణ లోపానికి గురైన మరుగుదొడ్లను అమెజాన్ పరిశ్రమ సహకారంతో మరమ్మత్తులు చేయిస్తామన్నారు. అనంతరం ఉపాధ్యాయులు చైర్పర్సన్ పరిశ్రమ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న : మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

కోహెడ మేజర్ న్యూస్:మండల కేంద్రం శ్రీ లక్ష్మి గార్డెన్ లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పొన్నం అంజయ్య కుమారుడు రాజేంద్రప్రసాద్ - ప్రియాంకల వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి,మండల పార్టీ అధ్యక్షుడు,పెరుగు నరేందర్ రెడ్డి, సినియర్ నాయకులు పోన్నాల లక్ష్మణ్,మాజీఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్,గవ్వ వంశీధర్ రెడ్డి పోలవేని కూమార్,కోత్తూరి రాజేందర్, పిల్లి సంపత్ కూమార్,బండమీది రాజమౌళి,కర్ర బిక్షపతి, అబ్దుల్ రహిమ్ చుంచు శ్రీనివాస్ తిప్పరవేని బాస్కర్,కోత్తూరి మనోహర్, సైఫోద్దిన్ ,చుక్క సురేష్, పిల్లి లక్ష్మణ్ ,చామంతుల తిరుపతి, గూడ బిక్షపతి,చుంచు సుమన్ ,పర్వేద కోమురయ్య ,జాలిగం దుర్గయ్య ,సిగిరి రాయమల్లు, కోనవేని బాల కిషన్, రాకేష్ ,రాము తదితరులు పాల్గొన్నారు.



# వేస్ట్ డీకంపోజర్ తో వరి కొయ్యకాలను కుల్లగొట్టాలి

## వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున



తొగుట,మేజర్ న్యూస్: వరి సాగు కోసం ప్రధాన పొలం తయారీలో భాగంగా కోత కోసిన తర్వాత మిగిలిన కొయ్యకాలను , గడ్డిని తగలబెట్టడం వల్ల పోషకాలు భూమికి అందకుండా పోతాయని అన్నారు.కొయ్యకాలును వేస్ట్ డీక%శీ% పోజర్ తో వరి కొయ్యకాలును కుల్లగొట్టాలని వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున అన్నారు. మండల పరిధిలోని పెద్ద మాసాన్ పల్లి గ్రామానికి చెందిన రైతు అంజా గౌడ్ వినియోగించిన వ్యవసాయ క్షేత్రాన్ని గురువారం రోజున ఆయన సందర్శించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ తగలబెట్టిన సరిగ్గా కాలిపోక భూమిలో కొల్లిపోవడానికి చాలా సమయం పడుతుందన్నారు. వరి కొయ్యకాలు పొలంలో సరిగ్గా కుళ్ళిపోక నాటు వేసినంక మొక్క వేరు వ్యవస్థకు సరిగ్గా ఆక్సిజన్ అందక వేర్లు కుళ్ళిపోవడం , ఆకులు ఎర్రబడడం వలన మొక్క పెరుగుదల ఆగిపోతుందన్నారు. ఎరువులు వేసినప్పటికీ మొక్క తీసుకోదన్నారు. ప్రధాన పొలం తయారీలో కొయ్యకాలు పూర్తిగా కుల్లిపోయేటట్టు చూసుకోవాలనీ సూచించారు. వరి కొయ్యకాలు మరియు గడ్డిలో సిలికాన్ అనే పదార్థం ఉంటుందన్నారు.వరి మొక్కకు రోదనిరోధక శక్తి , మరియు దృఢంగా పెరగడానికి చాలా అవసరం కానీ కొయ్య కాలు గడ్డిని తగలబెట్టడం వల్ల భూమికి సిలికాన్ అందకుండా పోతుందన్నారు.. వరి కొయ్యకాలు తగలపెట్టకుండా వేస్ట్ డీకంపోజర్ దున్నే పది రోజుల ముందు గడ్డిని పొలంలో పరిచి నీరు అందించి ఎకరానికి పొడి రూపంలో ఉన్న వేస్ట్ డీకంపోజర్ ఇసుకలో కలిపి చల్లుకోవాలి లేదా ద్రవ రూపంలో లీటర్ ద్రవాన్ని 200 లీటర్ నీళ్లలో పొలంలో పిచికారి చేసుకోవాలన్నారు.పొలం తడిగా ఉండేటట్టు చూసుకోవాలనీ , వరి కొయ్యకాలు తొందరగా కుళ్లిపోయి పంటకు మంచి పోషకాలు అందుతాయన్నారు.

# ఉపాధ్యాయుల సొంత డబ్బులతో పుస్తకాల పంపిణీ



రామాయంపేట మేజర్ న్యూస్: విద్యార్థులకు చేతిరాత ప్రాక్టీస్ కోసం ఉపాధ్యాయులు సొంత డబ్బులతో పుస్తకాల పంపిణీ చేశారు. ఈ మేరకు నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులంత కలసి తమ సొంత డబ్బుతో విద్యార్థుల హ్యాండ్ రైటింగ్ కోసం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల హ్యాండ్ రైటింగ్ నిమిత్తం ఇంగ్లీష్, తెలుగు కలసి మొత్తం 80 పుస్తకాలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్, గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి, మాజీ సర్పంచ్ బాల్నర్సవ్వ ఉపాధ్యాయులు గణేష్, దశరథం, వాలెంటరీ సౌమ్య లు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకం పై దరఖాస్తులు పరిశీలన





జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇళ్ల కేటాయింపునకు సంబంధించిన దరఖాస్తుదారుల పరిశీలన ప్రక్రియ కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ప్రారంభమైంది. స్థానిక బీరప్ప బస్తిలో చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి, కమిషనర్ మంగతాయారు ఆధ్వర్యంలో సిబ్బంది దరఖాస్తుదారుల ఇంటింటికి వెళ్లి దరఖాస్తులో పొందుపరిచిన ఖచ్చితమైన వివరాలను తెలుసుకున్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలో నివసించే అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇల్లు కేటాయిస్తామన్నారు. వారం రోజులపాటు పరిశీలన ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఇంటికి వచ్చే అధికారులకు సంపూర్ణంగా సహకరించాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ మల్లికార్జున్, ఆర్వో నర్సింలు, వార్డు ఆఫీసర్లు , మాజీ వార్డ్ మెంబర్ శారద, శ్రీనివాస్ రాజు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పులి మామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని, 12వ వార్డుకు సంబంధించిన రాగం పెద్ద అంజయ్య, సునిత దంపతుల నూతన గృహప్రవేశం మరియు సత్యనారాయణ స్వామి వేడుకలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వారితో పాటు ఇట్టి కార్యక్రమంలో ఆరూర్ అంజన్న, కర్చర్ల హరీష్ కుమార్, తాలెల్మ రాము, శ్రీహరి, సురేష్, బామిని రవి, సుభాష్, మాలె శ్రీను, వేణు, రాకేష్ పంతులు, ఉషాకిరణ్ యూత్ మరియు పి. ఎం. ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ తోటల రైతులతో సమావేశం



కోహెడ మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని మండల వెంకట్ రెడ్డి ఆయిల్ పామ్ తోట క్షేత్రంలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు సాగు చేయదలచుకున్న రైతులకు మండల వ్యవసాయ అధికారి సతీష్,ఉద్యానవన అధికారి బాలాజి ఆయిల్ పామ్ సాగు విధానం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట కి ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఉందని రోజు రోజుకి పంట గెలలకి ధర పెరుగుతుందని అందువల్ల ఆయిలపామ్ సాగు రైతులకు మంచి లాభాలు వస్తున్నాయని తెలిపారు.అదే విధంగా ఆయిల్ పామ్ సాగు గురించి ప్రభుత్వం నుండి అన్ని రకాల సబ్సిడీలను అందించి పంట సాగుకు ప్రోత్సహిస్తుందని,ఆయిల్ పామ్ పంటకి ఎలాంటి చీడపీడల బెడద కోతులు, అడవిపందుల బెడద ఉండదని,3 సంవత్సరాల వరకి అంతరపంటలు సాగుచేసుకోవచ్చని దానికి కావలసిన పెట్టుబడి సాయం కూడ అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీధర్ రెడ్డి,శివ,రాకేష్,మహిపాల్ రెడ్డి,ఆయిల్ ఫెడ్ క్షేత్ర అధికారులు రాము,యే-సుమని,రైతులు మండల రాంరెడ్డి, బాలకిషన్,చంద్రారెడ్డి సంతోష్ రెడ్డి,తిరుపతి రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, పొన్నాల ఒదయ్య, ముంజ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయుల అభినందనలు





మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూరు మండల కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల్లో విజయం సాధించిన మండలంలోని రేబర్తి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చంద్రబాను ఉపాధ్యాయ బృందం గురువారం అభినందించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మండల కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్పు క్రీడల్లో పురుషుల విభాగంలో వాలీబాల్ ప్రథమ స్థానంలో గెలుపొందారని కోకో క్రీడల్లో విద్యార్థినిలు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగే సీఎం కప్ క్రీడల్లో పాల్గొని జిల్లా స్థాయిలో రాణించి పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. భవిష్యత్తులో క్రీడలతోపాటు విద్యలో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శిరీష, కవిత, సంపత్, చంద్రారెడ్డి, రవి, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, నరసింహులు, ప్రశాంత్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గీతం పూర్వ విద్యార్థికి అరుదైన గౌరవం

**- ప్రపంచ సదస్సులో వక్తగా, న్యాయనిర్ణేతగా పాల్గొనే అవకాశం**

**- గ్లోబల్ ఐకాన్ అవార్డుతో సత్కారం**






పటాన్ చెరు మేజర్ న్యూస్ : గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ పూర్వ విద్యార్థి, ప్రస్తుతం అమెజాన్ రోబోటిక్స్ లో సిస్టమ్స్ డెవలప్ మెంట్ ఇంజనీర్-2గా పనిచేస్తున్న అనూజ్ సురావ్ కు అరుదైన గౌరవం దక్కింది. ఈనెల 6 నుంచి 12వ తేదీ వరకు అమెరికా, కేంబ్రిడ్జ్ లోని హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ పరిశోధనా సదస్సు (గ్లోబల్ రీసెర్చ్ కాన్ఫరెన్స్-2024)లో వక్తగా, న్యాయనిర్ణేతగా పాల్గొనడంతో పాటు 'గ్లోబల్ ఐకాన్ అవార్డు'తో సత్కారం పొందారు.బెంగళూరుకు చెందిన గ్లోబల్ ఎకనామిక్ ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ హరికృష్ణ మారం నేతృత్వంలో జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సులో రోబోటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధ రంగాలకు అనూజ్ చేసిన సేవలను గుర్తిస్తూ 'గ్లోబల్ ఐకాన్ అవార్డు'తో సత్కరించారు. అమెరికా అంకుర సంస్థల నిపుణుడు, వక్త, మార్గదర్శి, వ్యవస్థాపకుడు బారన్ అలెక్ స్టైరన్ చేతుల మీదుగా ఈ సత్కారాన్ని అందుకోవడం విశేషం. 'అడాప్టివ్ ఇంటర్ ఫేస్ తో ఏడబ్ల్యూఎస్ క్లౌడ్, కృత్రిమ మేధ ఆధారిత ఆటోమేటెడ్ రోబోటిక్ సిస్టమ్'పై అనూజ్ సంచలనాత్మక పరిశోధనా పత్రం సమర్పించారు. అంతేగాక తన పరిశోధనాంశాలను అక్కడ ప్రదర్శించడమే గాక, వినూత్న పరిశోధనా పత్రాల ఎంపికలో న్యాయ నిర్ణేతగా కూడా వ్యవహరించారు. అత్యాధునిక కృత్రిమ మేథస్సు, అడాప్టివ్ ఇంటర్




ఫేస్ ల ఏకీకరణను ప్రస్ఫుటించేలా అనూజ్ అధునాతన రోబోటిక్ సిస్టమ్ లను చూసేందుకు సదస్సుకు హాజరైన వారికి వీలుకల్పించారు. సంకల్ప్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా సామాజిక సేవ, అనాథలను ఆదుకోవడమే గాక, గీతం విద్యార్థిగా ప్రఖ్యాత ఐటీసీ సంస్థ నుంచి పర్యావరణ పరిరక్షణకు గాను నేషనల్ గ్రీన్ లీడర్ అవార్డును అనూజ్ అందుకున్నారు. ఆ తరువాత న్యూయార్క్ విశ్వవిద్యాలయం నుంచి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో ఎంఎస్ చేసి, అమెరికాలోనే స్థిరపడ్డారు. ప్రతిష్టాత్మక కార్యక్రమంలో గుర్తింపు తెచ్చుకున్న అనూజ్ గీతంలోని ఉన్నత విద్య, విలువల నాణ్యతకు నిదర్శనంగా నిలిచారనడంలో అతిశయోక్తి లేదు.

## గ్రామపంచాయతీ భవనానికి స్థల పరిశీలన

బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని వీరాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి స్థలాన్ని గురువారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ గురువారం పరిశీలించారు.అలాగే బిఎల్ఓ లత నూతన అంగన్వాడి కేంద్రం నిర్మించాలని ఎమ్మెల్యే కవ్వం సత్యనారాయణకు విజ్ఞప్తి చేయగా నిధులు మంజూరుకై హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,యూత్ మండలాధ్యక్షుడు కర్రావుల సందీప్ తదితరులు పాల్గొన్నారు



## వినియోగదారులు విద్యుత్ గ్రీవెన్స్ డేని సద్వినియోగం చేసుకోండి

### ఏ డి ఈ మాధవరావు

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ ప్రజలు కు తెలియజేయడం ఏమనగా తేదీ 13.12.2024 ఉదయం 11:00 గం. ల నుండి విద్యుత్ గ్రీవెన్స్ డే సందర్భంగా పటాన్చెరు డివిజన్ ఆఫీస్ నందు వినియోగదారులు తమ వార్డులలో ఏమైనా సమస్యలు ఉన్న యడల తమ పిర్యాదులను లిఖిత పూర్వకంగా సమర్పించగలరని ప్రకటనలో ఏ డి ఈ మాధవ రావు ,ఏ ఈ రామ కృష్ణా రెడ్డి తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుడు నగేష్ జన్మదిన వేడుకలు



తెలంగాణ రాష్ట్ర అంతర్జాతీయ గొర్రెలపెంపకదారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీ బూరుగడ్డ నగేష్ అన్న పుట్టినరోజు సందర్భంగా ఈరోజు పిఎన్ ఫౌండషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో స్థానిక నాయకులూ,కాలనీ అధ్యక్ష విభాగ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## తపస్ ధర్మాగ్రహ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ




రామాయపేట మేజర్ న్యూస్ : పిఆర్సి నీ వెంటనే ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏ లను వెంటనే ప్రకటించాలని, 317 బాధితులకు స్థానికత ఆధారంగా వారి వారి జిల్లాలకు కేటాయించాలని కోరుతూ నిజాంపేట మండల కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సుకన్య ఈనెల 17న ఇందిరా పార్క్ లో జరిగే ధర్మాగ్రహ దీక్షలో పాల్గొనేందుకు ఉపాధ్యాయులందరూ విచ్చేయాలని కోరుతూ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉమ్లా నాయక్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మహేందర్ సంఘ నాయకులు రవీందర్ రెడ్డి, అర్జున్, వెంకటస్వామి, ఆలీ సుచరితరాణి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హ్యాండ్ బాల్ క్రీడలకు

### ఆదర్శ పాఠశాల విద్యార్థిని ఎంపిక



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థిని గుండె అన్విత జాతీయస్థాయి హ్యాండ్ బాగ్ క్రీడలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ అందె గణేష్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ లో తుక్కుగూడ లో జరిగిన హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో గుండె అన్విత ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. డిసెంబర్ 17న మహారాష్ట్రలోని లుధియానా ప్రాంతంలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ జట్టు తరపున తను ఆడనున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో కూడా రాణించి తెలంగాణకు ఆదర్శ పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థినిని ప్రిన్సిపాల్ గణేష్ పాఠశాల ఉపాధ్యాయ బృందం పి ఈ టి ప్రేమ్ కుమార్ లు అభినందించారు.

# ఈ నెల 14న సంక్షేమ గృహాలు, పాఠశాలల్లో డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం

● ఈ నెల 14న జిల్లాలోని (80) విద్యాసంస్థల్లో పండుగ ● వాతావరణంలో నిర్వహణ - పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా విద్యాసంస్థలను పరిశుభ్రంగా ఉంచాలి ● విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు జరగాలి ● విద్యా సంస్థలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదు కాకుండా చూడాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.., జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని లిఅదనపు కలెక్టర్ నగేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్ని మండలాల ఎంఈఓలు, వసతి గృహాల వార్డెన్ లు, ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్లి మాట్లాడుతూ..డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలిలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 40 శాతం డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ఈ నెల 14న జిల్లాలోని (80) విద్యాసంస్థల్లో పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే ఆ రోజు ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ముఖ్య అతిథిచే పాఠశాలల పర్యవేక్షణ, 12 నుంచి 12:30 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు/విద్యార్థులతో ముఖాముఖి ఉంటుందని, 12:30 నుంచి 1 వరకు డైట్ ప్లాన్ బ్యానర్, హ్యాండ్ బుక్ ఆవిష్కరణ, ముఖ్య అతిథి స్పీచ్ అనంతరం 1 కి మధ్యాహ్న భోజనం ఉంటుందని తెలిపారు. అందుకు తగిన ఏర్పాట్లను సమన్వయంతో పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్య అతిథి స్పీచ్, బ్యానర్, హ్యాండ్ బుక్, తదితరాల పట్ల చర్యలు చేపట్టాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, కార్యక్రమాన్ని సాఫీగా జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేస్తారని, ఇందుకు అనుగుణంగా ప్రజాప్రతినిధులకు, విద్యార్థినీవిద్యార్థుల తల్లిదండ్రులకు ముందస్తు ఆహ్వానాలు పంపాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా విద్యాసంస్థలను పరిశుభ్రంగా ఉంచాలని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, నాణ్యమైన పదార్థాలతో శుచిరుచికరమైన ఆహారాన్ని సిద్ధం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి సారించిందని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించుటకు కృషి చేస్తోందని, ప్రణాళికాబద్ధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రతను సరైన విధంగా నిర్వహించాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని, వంట సరుకులు, వండే విధానం, వంట పదార్థాలలో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని, రిజిస్టర్ ల నిర్వహణలో ఎటువంటి అలసత్వం పనికిరాదని, నూకలు, పురుగులు లేని బియ్యాన్ని వండాలని, వంట మనుషులు అప్రాన్ ధరించాలని, జుట్టుకు మాస్క్ వేసుకోవాలని, బల్లులు, బొద్దింకలు లేకుండా సరుచూసుకోవాలని, నాణ్యతతో పాటు పరిమాణం కూడా చాలా ముఖ్యమని సూచించారు. జిల్లాలో రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో కంప్లయింట్ బాక్స్ లను ఏర్పాటు చేయాలిలిసోమవారం నుంచి జిల్లాలో గల మొత్తం రెసిడెన్షియల్ పాఠశాలలు, సతి గృహాల్లో కంప్లయింట్ బాక్స్ లను ఏర్పాటు చేయాలని, పాఠశాలలు, వసతి గృహాల్లో






మరుగుదొడ్లు, మూత్రశాలలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ నీలిమ, బీసీ సంక్షేమ అధికారి జగదీష్, మైనార్టీ సంక్షేమ అధికారి జమ్మల నాయక్, ఎస్సీ సంక్షేమ అధికారి శశికళ, బీసీ, సంక్షేమ, మైనారిటీ పాఠశాలల ప్రిన్సిపాల్స్, వసతి గృహాల వార్డెన్లు, ఎంఈఓలు, హెడ్ మాస్టర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సీఎం కప్ క్రీడా పోటీలు






మునిపల్లి మేజర్ న్యూస్ : సీఎం క్రీడా పోటీల్లో భాగంగా మండల పరిధిలోని లింగంపల్లి గురుకుల పాఠశాల ఆవరణలో నిర్వహించిన క్రీడా పోటీలు గురువారం నాడు విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలు పోటీలో నిలువగా ఇందులో వాలీబాల్ మహిళల విభాగంలో మునిపల్లి, కంకోల్, ఖమ్మం పల్లి, వాలీబాల్ పురుషుల విభాగంలో లింగంపల్లి, మునిపల్లి, పెద్దచెల్మెడ, ఖో ఖో మహిళా విభాగంలో కంకోల్ , ఖమ్మంపల్లి, లోనికలాన్, బాలురు విభాగంలో లింగంపల్లి, మునిపల్లి , ఖమ్మంపల్లి, కబడ్డీ మహిళా విభాగంలో మునిపల్లి, ఖమ్మంపల్లి, కంకోల్, బాలుర విభాగంలో హైద్లా లాపూర్, మునిపల్లి, లింగంపల్లి, ఫుట్బాల్ లో లింగంపల్లి, మునిపల్లి గ్రామపంచాయతీ విజేతలుగా నిలిచాయి. క్రీడాలో గెలుపొందిన క్రీడాకారులకు రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి ఎంపీడీవో డాక్టర్ హరినందన్ రావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, నాయకులు ఖయ్యూమ్, సాగర్ పటేల్, రేగోటీ నరేష్, చీలపల్లి వీరన్న, ఎంపీడీవో కార్యాలయ పర్యవేక్షకులు రామలింగం, పీడీలు మన్సూర్, కరుణాకర్ రెడ్డి, గీత, సురేందర్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి : సిపి. అనురాధ

● పాఠశాలలో కళాశాలలో పనిచేసే ఉపాధ్యాయులు పిల్లలను గమనించాలి ● పిల్లల మానసిక శారీరక పరిస్థితి గమనించి షీటీమ్ కు సమాచారం అందించాలి ● పిల్లల, మహిళల రక్షణకు భరోసా కల్పించాలి ● స్కూల్ లలో పనిచేసే ఉపాధ్యాయులకు ● షీటీమ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను తెలియపరచాలి ● హాట్స్పాట్స్ వద్ద, స్కూల్ లలో మరిన్ని ఫిర్యాదుల బాక్సు ఏర్పాటు చేయాలి ● ఫిర్యాది బాక్సులో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి ● హాట్స్పాట్స్ పై నిఘా మరింత పెంచాలి ● మహిళలను పిల్లలను కావాలని ● వేధింపులకు గురి చేస్తే మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి





సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: షీటీమ్, భరోసా, స్నేహిత సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలని సిపి అనురాధ సూచించారు. షీటీమ్ సిబ్బంది సహాయం కోరి వచ్చే మహిళలు పిల్లల పట్ల గోప్యత పాటించాలని అన్నారు. సంబంధిత ఏసీపీలు వారానికి ఒక రోజు షీ టీమ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై మానిటర్ చేయాలని చెప్పారు. మహిళలకు, ఆడపిల్లలకు షీ టీమ్ రక్షణ కల్పిస్తుందని భరోసా ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలన్నారు. స్కూల్ లలో కాలేజీలలో షీటీమ్ ప్రోగ్రాం అయిపోయిన తర్వాత సంబంధిత టీచర్లతో మరియు పిల్లలతో కాసేపు సరదాగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలన్నారు. స్కూల్ టీచర్లు స్కూల్ కు వచ్చే అమ్మాయిలలో ఏమైనా ప్రవర్తనలో మార్పు వస్తే వెంటనే సంబంధిత షీటీమ్ సిబ్బందికి తెలియపరచాలన్నారు. వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ యూట్యూబ్ రీల్స్ తదితర సోషల్ మీడియాలను చూడకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలన్నారు. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ అమ్మాయిల విషయంలో ఏదైనా సంఘటన జరగకముందే సంఘటన జరగకుండా కౌన్సిలింగ్ చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. అమ్మాయిల మైండ్ సెట్ మారే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు. యుక్త వయసులో తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తును అందాకారం లోకి నెట్టేస్తాయన్నారు. షీటీమ్ భరోసా సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ఫోక్సో కేస్ స్టడీ లను తెలియపరచి అవగాహన కల్పించాలని అన్నారు. ఈవిటీజింగ్ జరిగే హాట్స్పాట్ వద్ద ప్రత్యేక నిఘా ఉ



ంచాలని తెలిపారు. ప్రతిరోజు స్కూల్లో కాలేజీలు తదితర ప్రాంతాలలో మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి మహిళల భద్రత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. హాట్స్పాట్ పరిసర ప్రాంతాలలో షీటీమ్ కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేయాలని మహిళా ఇన్స్పెక్టర్ దుర్గా కు సూచించారు. షీటీమ్ జిల్లా నెంబర్, మరియు షీటీమ్ సిబ్బంది నెంబర్లు కాలేజీలు స్కూల్ ల వద్ద పిల్లలకు కనబడే విధంగా చిన్న చిన్న బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా దేవాలయాలు, కోమటి చెరువు, పాండవుల చెరువు, ఆక్సిజన్ పార్క్, రాజీవ్ పార్క్, అర్బన్ పార్క్, బస్టాండ్ల వద్ద, స్కూల్లో కాలేజీల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. భరోసా సెంటర్ సిబ్బంది కూడా తరచుగా షీటీమ్ కార్యక్రమంలో పాల్గొని మైనర్ అమ్మాయిలకు అందిస్తున్న సేవలు గురించి వివరించాలని సూచించారు. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. మైనర్ అబ్బాయిలు అమ్మాయిలు కనబడితే కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. కౌన్సిలింగ్ నిర్వహించే సమయంలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం హాట్స్పాట్ వద్ద విసిబుల్ పోలింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, మూడు డివిజన్ల షీటీమ్ సిబ్బంది, సిద్దిపేట భరోసా సెంటర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిద్రమత్తులో నిఘా నేత్రాలు



మద్దూర్/మేజర్ న్యూస్ : ఉమ్మడి మద్దూరు మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో నిద్రమత్తులో నిఘా నేత్రాలు దర్శనమిస్తున్నాయి. మండల కేంద్రంతో పటు గ్రామాల్లో అధికారులు 161 నిఘా నేత్రాలు ఏర్పాటు చేసినప్పటికీ ఏ ఒక్క నిఘానేత్రం పని చేయకుండా తుప్పు పట్టిపోయి అస్తవ్యస్తంగా దర్శనమిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో నర్సాయపల్లి, సలాకపూర్, లద్నూర్, వంగపల్లి, బైరాన్ పల్లి, కూటిగల్, జాలపల్లి, తోర్నాల, ధర్మారం గ్రామాలలో సుమారు 90 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ కనీసం 15 సీసీ కెమెరాలు కూడా పనిచేయని దౌర్భాగ్య స్థితి ఏర్పడింది. వివిధ గ్రామాలలో ఇసుక

- రోజురోజుకు పెరిగిపోతున్న చోరీలు
- వరుస చోరీలతో బెంబేలెత్తుతున్న ప్రజలు,రైతులు
- నిఘా నేత్రాల పర్యవేక్షణలో అధికారుల నిర్లక్ష్యం

మాఫియా దారులు ఏకంగా సీసీ కెమెరాలు ధ్వంసం చేసి వ్యాపారం సాగిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కమలాయపల్లి, అర్జున్ పట్ల, దూల్మిట్ట, గ్రామాలలో ఏర్పాటుచేసిన నిఘా నేత్రాలు పనిచేయడం లేదనే నేపంతో తీసివే మరల ఏర్పాటు చేయలేని పరిస్థితిలో అధికారులు ఉన్నారు. ఈ మధ్యకాలం మండలంలోని సలకాపూర్ లో బీరప్ప దేవాలయం, రేబర్తి లో పెద్దమ్మ దేవాలయం, బైరాన్ పల్లిలో దుర్గమ్మ దేవాలయం, బెక్కల్ లో దుర్గమ్మ దేవాలయం,లద్నూర్ లో దుర్గమ్మ దేవాలయాల్లో, కూటిగల్ గ్రామంలోని సమ్మక్క సారలమ్మ దేవస్థానం వద్ద గుర్తుతెలియని దుండగులు హుండీలు పగలగొట్టి చోరీలకు పాల్పడిన సంఘటనలు జరిగాయి. అదే కాకుండా గత రెండు నెలలుగా గ్రామాల్లో వ్యవసాయ బావుల వద్ద వ్యవసాయ పనులు పూర్తి చేసుకొని ట్రాక్టర్లు నిలిపి వస్తే సుమారు మండల వ్యాప్తంగా 30 నుండి 40 బ్యాటరీలు గుర్తుతెలియని దుండగులు దొంగిలించినప్పటికీ ఏ ఒక్క నిందితుడిని కూడా అధికారులు పట్టుకోలేదు. మండలంంలో నిఘా నేత్రాలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వరుస చోరీలు జరుగుతున్నాయి. దీంతో మండల ప్రజలు బెంబేలెత్తుతున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిఘా నేత్రాలపై పర్యవేక్షణ చేపట్టి దొంగతనాల నియంత్రణ చేపడుతూ మండల ప్రజలకు రక్షణ కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు : ఏ ఎస్సై వాణి




కొల్చారం మేజర్ న్యూస్: మండలపరిధిలోని పోతం శెట్టి పల్లి ఎక్స్ రోడ్ వద్ద ఏ ఎస్సై వాణి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. గంజాయి, గుట్కా మాదకద్రవ్యాలు నిషేధంలో ఉన్నాయని, ఎవరైనా అక్రమ రవాణా చేసినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . నూతన వ్యక్తులను ప్రశ్నిస్తూ వివరాలపై ఆరా తీశారు. వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. నంబర్ ప్లేట్ లేకుండా రోడ్డుపై నడిపిస్తున్న వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్లను ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని సూచించారు. కార్యక్రమంలో,పిసి లు శంకర్ రావు, ప్రభాకర్, యాదమ్మ , సిబ్బంది ఉన్నారు.

# తూప్రాన్ బాలుల గురుకుల పాఠశాలలో గెలుపొందిన వారికి బహుమతులు

## మున్సిపల్ చైర్పర్సన్ మండల జ్యోతి కృష్ణ



తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో తెలంగాణ ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా నిర్వహించిన సీఎం కప్ టోర్నమెంట్ యందు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి విజేతలు కు వాలీబాల్, కబడ్డీ మరియు కోకో టీం ల విజేతలకు బహుమతులను అందజేశారు, ఈ సందర్భంగా లిమున్సిపల్ చైర్పర్సన్ మామిళ్ళ జ్యోతి కృష్ణలి మాట్లాడుతూ విద్యార్థులు విద్య తో పాటు కీడారంగంలో విద్యార్థులు కనపర్చాలని విద్య ఎంత అవసరమో విద్యార్థులకు ఆరోగ్యవంతంగా ఉండాలంటే కీడారంగంలో కూడా ముందుండాలని రాబోయే రోజుల్లో నేటి విద్యార్థులే రేపటి పౌరులని ఆమె పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కమిషనర్ గణేష్ రెడ్డి వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ 7వ వార్డ్ కౌన్సిలర్ జిన్నా భగవాన్ రెడ్డి, ఎంఈఓ సత్యనారాయణ కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా జమాల్పూర్ లక్ష్మీబాయి నర్సోజి గార్ల ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులను బహుకరించడం జరిగింది. తదనంతరం క్రీడలను సమిష్టిగా పూర్తి చేసినందుకు ఫిజికల్ డైరెక్టర్లకు సన్మానం ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ చింతల మధు సానిటరీ ఇన్స్పెక్టర్ మన్నే భాస్కర్ ,జవాన్లు ఇర్ఫాన్ ,వెంకటేష్,



వినోద్ ,పాఠశాల యాజమాన్యం క్రీడాకారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి




జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం కాజిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జిఎంఆర్ కాలనీ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ బొల్లారం సిఐ రవీందర్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. నూతనంగా ఏర్పడ్డ జిఎంఆర్ కాలనీ, జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధికి అన్ని విధాలా సహకరించాలని కోరుతూ కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసే దిశగా పోలీసు యంత్రాంగం కృషి చేయాలని ఈ సందర్భంగా వినతిపత్రం ద్వారా కోరారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు జనార్ధన్ పాల్గొన్నారు.

# కొల్చారం మండల గ్రామాల్లో మొదలైన సర్వే : ఎట్టకేలకు పకడ్బందీగా సాగుతున్న సర్వే

కొల్చారం మేజర్ న్యూస్: రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సమగ్ర కుటుంబ సర్వే సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే కంప్లీట్ కావడంతో మళ్లీ గృహ సర్వే మొదలుపెట్టారు కొల్చారం మండల గ్రామాలతో పాటు అన్ని గ్రామాల్లో గృహ లక్ష్మి సర్వే నిర్వహిస్తున్నారు మొదటి గా గృహ సర్వే చేస్తున్నట్టు అర్థమవుతుంది గృహాలు ఎవరికి ఇవ్వాలో లేదో అని లెక్క తేల్చేందుకు ముందు జరిగిన సర్వే ఆధారంగా మళ్లీ ఇందిరమ్మ గృహాల సర్వే నిర్వహిస్తున్నారు ఎట్టకేలకు పకడ్బందీగా ఈ సర్వే చేపడుతున్నారు కొల్చారంలో గురువారం నిర్వహించిన ఇంటింటా తిరుగుతూ సర్వే నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొల్చారం గ్రామ ఎంపీడీవో కృష్ణవేణి



తో పాటు సెక్రటరీ అంజయ్య కారోబార్ ప్రభాకర్ పంచాయతీ గ్రామ సిబ్బంది అలీ ఈ సర్వేలో పాల్గొన్నారు.

## చోరీకి గురైన సెల్ ఫోన్లు అప్పగింత




పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్: చోరీకి గురైన సెల్ఫోన్లను స్థానిక ఎస్సై శంకర్ గురువారం బాధితులకు అందజేశారు. శంకరంపేట గ్రామానికి చెందిన సిహెచ్ ప్రవీణ్ తన యొక్క రియల్మీ ఫోన్ పోయినదని మరియు కిష్టాపూర్ గ్రామానికి చెందిన ఆంజనేయులు తన రియల్మీ ఫోన్ పోయినదని ఫిర్యాదు చేయగా సీఈఐ ఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి పోగొట్టుకున్న రెండు ఫోన్లను వారికి అప్పగించడం జరిగినది ఎవరైనా తాము ఫోన్ పోగొట్టుకున్నట్లయితే అట్టి ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేస్తే పోగొట్టుకున్న ఫోన్లు తిరిగి పొందవచ్చు అన్నారు.

## విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించాలి

**-సీఎం కప్ విజేతలకు బహుమతులు అందజేత - పిసిసి సభ్యులు మున్నూరు కిషన్**



రేగోడు మేజర్ న్యూస్: సీఎం కప్ క్రీడాలను మండల కేంద్రమైన రేగోడు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఈ క్రిడల్లో గెలుపొందిన విజేతలకు పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్ గురువారం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రిడల్లో రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లు యాదగిరి, రాజేందర్ పాటిల్, మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చోటు మియా, ఏఎంసీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా, పోలీస్ కృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పర్సనల్ సెక్రటరీగా నాగేందర్ రెడ్డి నియామకం



మర్కుక్ మెజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ కు పర్సనల్ సెక్రటరీగా నాగేందర్ రెడ్డి నియామకమయ్యారు. మర్కుక్ మండల వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న నాగేందర్ రెడ్డి కేసీఆర్ కు పర్సనల్ సెక్రటరీగా నియామకం అవ్వడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా నాగేందర్ రెడ్డి కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ తో మర్యాదపూర్వకంగా కలిశారు. కెసిఆర్ కు పర్సనల్ సెక్రటరీగా నాగేందర్ రెడ్డి నియామకం అయిన విషయం తెలిసిన వెంటనే మండలంలోని బి ఆర్ఎస్ నాయకులు అభినందనలు తెలిపారు.